# దేవునితో నా దైనిక నడక

## 1

### ఆత్మ సంబంధమైన స్థితి (1)

దేవునితో దైనిక నడక అన్నా, నిజమైన ఆత్మ సంబంధమైన స్థితి అన్నా రెండును ఒక్కటే. నిజమైన క్రైస్తవ్యం అన్నా, నిజమైన ఆధ్యాత్మికత అన్నా, రెండును ఒక్కటే. ఆధ్యాత్మికత నేడు తిరిగి నవీన ధోరణిని ధరించింది. "ఎలాగు" అనే దానికంటెను, 1996లో ఆత్మ సంబంధమైన స్థితిమీద ఎక్కువ రచనలు వచ్చాయి. చింతాజనకంగా క్రైస్తవ్యంలోనికి జనులు రాకుండ, "ఆత్మ సంబంధమైన స్థితి" అనే దానిలోనికి వెళ్లుతున్నారు. "దేశీయ, పాశ్చాత్యదేశీయులలోని" గాయకులు దీనిని బాగుగా వర్ణించి యుండవచ్చు:

> నేను మత సంబంధమైన వ్యక్తిని కాను. నేను చర్చికి వెళ్లను లేదా ఏ ధర్మశాస్త్రాన్ని గాని లేక మత విశ్వాసాన్ని గాని మరి దేనిని నమ్మను. కాని ఆత్మ సంబంధమైన విశ్వముందని నేను నమ్ముతాను. నేను హిందూ మతం, క్రైస్తవ్యం, బుద్ధ మతం, స్థానిక అమెరికన్ స్పిరిచ్యుఆలిటీ అనేవాటిని గూర్చి చదువుతాను. నేనొకవిధమైన ఆత్మ సంబంధపు కుక్కను. నేను నిండైన ఏ జాతినీ కాను, నాకు ఏది పని చేస్తుందో దానిని తీసికొంటాను.

సిద్ధాంతము, ఒప్పుదల, లేక విశ్వాసం లేకుండ ఆత్మ సంబంధమైన స్థితి ఎలా వస్తుంది? ఆలోచన లేకుండా విశ్వాసం ఉండదు. మన సంగీత స్నేహితుడు తనకు తానే దేవుడయ్యాడు; తన సొంత సంఘమయ్యాడు. ఇది "నీయంతట నీవే" చేయుము అనే ఆత్మ సంబంధమైన స్థితి. ఆత్మ సంబంధమైన ఈ స్థితి స్వార్థపరత్వంలోను, అహంభావంలోను అంతమైనదైయుండవచ్చు. అంతరంగపు అపాయం ఎల్లప్పుడు "స్వయం నిమగ్నత," "స్వయం – అభివృద్ధి" అనేది నిజంగా ఆత్మీయ స్థితియై ఉండదు.

దేవునికి, బైబిలుకు, క్రీస్తుకు, సత్యానికి, సంఘానికి లేక వివేచనకు భిన్నంగా ఆత్మ సంబంధమైన స్థితి ఎలా ఉండగలదు? అన్నిటికంటె, ఆత్మ సంబంధమైన స్థితి స్వయం సేవయైయుండదు. "ఆత్మ సంబంధమైన స్థితి" అనే పద రూపాన్ని ఉపయోగించి బైబిలు ఎక్కువగా చెప్పడం లేదు. అబ్రాహాము, మోషే, దావీదు, పౌలు అనే వారిమీద గొప్ప ప్రతిపాదనలు చేయబడ్డాయి కాని, "ఆత్మసంబంధులని" వారిని వర్గీకరించలేదు. పన్నెండు మంది అపొస్తలులను నీవు ఎలా వెలకడతావ్? వారిలో అత్యంత ఆత్మ సంబంధి ఎవరు? అవసరమైన కొన్ని బైబిలు రిఫరెన్సులు: 1 కొరింథీ. 2:9–16; 3:1; గలతీ. 6:1; ఎఫెసీ. 1:3; కొలస్సీ. 1:9; 1 పేతురు 2:5; రోమా 8:6; KJV.

ఉన్నదానికంటే మనం ఎక్కువ భక్తులమన్నట్టు తలంచబడగోరతాం. కానుకలు

యిచ్చేటప్పుడు పరిసయ్యులు బూరలు ఊదించుకున్నారు, సమాజ మందిరాల్లో దీర్ఘ ప్రార్థనలు చేశారు, సంత వీధులలో వందనాలు కోరారు, ఉపవాసమున్నప్పుడు ముఖం వికారం చేసికొన్నారు (మత్తయి 6:1-18). నూతన పరిచర్యలో తొలి సంవత్సరం సువార్తికులు భయపడతారు. వారు నిజంగా ఉన్నంతకంటె ఎక్కువ నమ్మకస్థులైయున్నట్టు కనపడాలనుకుంటారు. ఒక్క సంవత్సరంపాటు ఒకరినొకరు ఎరిగిన తరువాత ఈ ఆట ఆగిపోతుంది. ఏదియెలాగున్నా, మనం మనలనే మోసగించుకోగలం - మోసగించు కుంటాం కూడా. కొన్ని సార్లు యితరులను మోసగించగలం - మోసగిస్తాం కూడా! తమ భక్తిచేత యితరులను ఒప్పించ తలచినవారు, "తమ ఫలము పొందియున్నారని" ప్రభువు తెలియజేశాడు (మత్తయి 6:2, 5, 16). నిజమైన భక్తి యితరులకంటె మనం ఉత్తములమనే తలంపు పుట్టింపదు (లూకా 18:9-14).

అసలైనదేదో తెలిసికొనడానికి, నకిలీదాన్ని మనం పరిశీలించవచ్చు. ఏది ఆత్మసంబంధమైన భక్తి కాదు?

(1) అది "మరకలు పడ్డ గాజులా కన్పించేది కాదు - పరిశుద్ధమైన మూలుగు" కాదు. అనేకులు ప్రత్యేకమైన దుస్తులు ధరిస్తారు, "మతస్థులుగా మాట్లాడతారు," పవిత్రులైనట్టు ప్రవర్తిస్తారు. అట్టివారు వేషధారులని - ప్రభువైన యేసు ఖండించాడు. అందరు ఏకగ్రీవంగా అంగీకరించేది ఒకటుంది. అదేమంటే: "స్వనీతి కంపుకొట్టుతుంది." అది కనబడేవరకు ఆత్మ సంబంధమైన స్థితి రమ్యంగానే ఉంటుంది.

(2) అది "వ్యక్తిగతమైన మతం" కాదు. "వ్యక్తిగతమైన భక్తి" పడిపోతుంది! దేవుడు నరుని గూర్చి చెప్పిన మొదటి సంగతి ఏమంటే - "నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు" (ఆది. 2:18). "ఒంటరి మనిషి మనిషే కాదు." తనకు తానుగా విడిచిపెట్టబడిన నరుడు అపవాదిగా రూపొందవచ్చు!

> ఆత్మ సంబంధమైన స్థితి నరముల వ్యాధిగా ఎదుగుతుంది,
> స్వార్థపరత్వంగా దిగజారుతుంది,
> నటనగా రూపుదిద్దుకుంటుంది,
> బలత్కారంగా మారవచ్చు.
> మనిషి యొక్క హీనాతిహీనమైన పాపం ఆత్మ సంబంధమైనదే కావచ్చు.

సాధారణంగా, క్రమబద్ధమైన మతాన్ని ప్రజలు నేడు చిన్న చూపు చూస్తున్నారు. సంఘము భక్తికి అంతరాయం కలిగిస్తుందని కొందరు తలంచుతారు. భక్తి, సంఘము అనేవి రెండును కలిసి ఉండలేవని కొందరు భావిస్తారు. రక్షింపబడిన పాపులు సంఘంతో చేర్చబడుతున్నారు. మనం "వెలుపలికి పిలువబడినవారం" (కుటుంబం). తమను స్వతంత్రులుగా చేసికోవాలని జనులు కొండలకు పారిపోగా, యేసు లోకానికి వచ్చి మనలను కలిపాడు. నిజమైన భక్తి ఐక్యపరచబడిన బాంధవ్యంలోనే కనబడుతుంది. ఎవడు స్వయంగా ఆత్మసంబంధమైన మహా వీరుడు కాలేదు.

# హెచ్+ఎస్ = ఓఎస్ (1)

## (యాకోబు 4:6-10)

"ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి, అప్పుడాయన మిమ్మును హెచ్చించును" (యాకోబు 4:10).

హెచ్ + ఎస్ = ఓఎస్.[1] వినయంగల సేవకులు = విధేయులైన సేవకులు. యాకోబులోని మన లేఖన భాగాన్ని మరల చదువు. "ఓఎస్" అంటే "విధేయులైన సేవకులు." దేవుడు కోరేదీ, ఉపయోగించుకొనేదంతా వారినే. "సంఘపు పనివాడు" అనేది బైబిలు పదం కాదు. విధేయులైన సేవకులు దేవునితో నడుస్తారు; దేవునితో నడిచేవారందరు విధేయులైన సేవకులే. వారంతా ఒక్కటే. మన లేఖన భాగంలో, అణకువ ప్లస్ లోబరచుకొనడం అనేవి ఒకే ఒకదాన్ని పుట్టిస్తాయి = విధేయులైన సేవకులను. అణకువ, లోబడుట అనేవి – విధేయులైన సేవకులకు సమానం. దేవుడే దేవుడు, నేను కాను. దేవునితో నడిచేవాడెవడైనా అణకువయు లోబడువాడునై యుండాలి.

దేవుని గూర్చి మన అవగాహన ఎంత ఎక్కువగా ఉంటే, మన అణకువ అంత ఎక్కువగా ఉంటుంది. మన అణకువ ఎంత ఎక్కువగా ఉంటే, మనం లోబడడం అంత అధికంగా ఉంటుంది. క్రైస్తవ్యం యొక్క ప్రాథమిక సుగుణం అణకువయే. నీవు అణకువను చేపట్టేవరకు బైబిలు సంబంధమైన ఆత్మీయతలో నీవు ముందుకు సాగలేవు. క్రైస్తవుని నడక అణకువతో ఆరంభమై దానితోనే అంతమౌతుంది.

మన నవీన నాగరికతలో ఆత్మీయ భక్తి ఒక రూపానికి వచ్చింది. ఏదియెలాగున్నా, అణకువ "లేకుంటే" లోబడడం అనేది "రాజకీయంగా సరికాదు." అందువలన, భక్తి అని ఎక్కువగా చాటుకునేది ఆత్మీయ భక్తికాదు. అది అణకువకు సంబంధించి కాకపోతే, అది దేవుని సంబంధమైనది కాదు! బైబిలు సంబంధమైన భక్తి గర్వాన్ని వృద్ధి చేయదు. అహంభావము గల, ఏదో ప్రత్యేకమైన శక్తి ఉన్నట్టు చెప్పుకునే నాయకులను మనం ఎందుకు వెంబడిస్తూ వారికి బహుమానాలనిస్తాం? క్రైస్తవులు అన్నిసార్లు సర్దుకొని పోలేరు, కాని అన్నివేళల వారు అణకువగలవారైయుండాలి.

"నేను ఎక్కడికి వెళ్లే అవకాశం లేక బహు అధికమైన ఒప్పుదలతో అనేక సార్లు నేను మోకాళ్లమీదికి నడిపింపబడ్డాను" అని అబ్రాహాం లింకన్ చెప్పాడు.[2] మన సేవకుని సమస్య అణకువ సమస్య. కేవలం అణకువగల ప్రజలు మాత్రమే సేవ చేస్తారు. సేవకులలోనుండి మీ సువార్తికులనందరిని, నాయకులను, ఉపదేశకులను ఏరుకోండి. ఇందువలననే పెద్దలు ముందుగా పరిచారకులైయుండడం మంచిది. (సేవకులు, అధికారులు కారు).

## దేవుడు మరియు గర్వం మిళితం కానొల్లపడదు

"దేవుడు అహంకారులను ఎదిరించును" అని యాకోబు చెప్పాడు (యాకోబు 4:6బి). గర్విష్ఠియైన సభ్యునితోగాని అహంకారంగల సంఘంతోగాని దేవునికి పనియుండదు. ఇంతకు మనం ఎప్పుడు నేర్చుకుంటాం? తన ఉపమానాలలో ప్రభువు గర్వానికి వ్యతిరేకంగా బోధించాడు. ప్రకటన గ్రంథంలో అహంకారంగల సంఘాలను ప్రభువు తీవ్రంగా గద్దించాడు. గొప్ప పేరుగల సార్దీస్ సంఘం చచ్చింది (ప్రకటన 3:1). "నేను ధనవంతుడను, … నాకేమియు కొదువలేదని" లవొదికయ సంఘం అనుకొంది (ప్రకటన 3:17ఎ). అంతకంటె ఎక్కువ అవివేకమైన, పాపమైయున్న ప్రతిపాదన మరి ఏదైయుంటుంది? లవొదికయ తన నులివెచ్చని స్థితికి సహజంగా పేరుగాంచింది. వారి గర్వాన్ని సహితం దేవుడు సమానంగా జ్ఞాపకం చేసికొంటున్నాడు. అహంకారముగల సంఘము లోకాన్ని రక్షించలేదు.

**"అణకువ, నేను దాన్ని ఎలా పొందాను"** అనే పుస్తకం వ్రాసిన సువార్తికుని మనం అపహసిస్తాం! ఒకప్పుడు "తలవంచకుండ కూర్చుండిన" సువార్తికుని మేమెరుగుదుము. ప్రజలు తమ "వినయమైన అభిప్రాయాలను" వినిపించారు. "అహంబావపు అభిప్రాయాన్ని" తెలిపిన ఎవని గూర్చియైనా నీవు వినియుంటావా? "గొప్ప క్రీడాకారుని సీటు బెల్ట్ పెట్టుకొని కూర్చుండుమని" విమానంలో పనివాడు చెప్పాడు. "సూపర్ మేన్‌కు సీటు బెల్ట్ అవసరం లేదు" అని ఆ పనివాడు వెంటనే వడ్డించాడు!

నేను నా గర్వంచేత అనుదినం దిగ్భ్రమ చెందుతాను. ఏదైనా చెప్పినా చేసినా ఆలోచనలకు బాధ కలుగుతుంది. నేను రియాక్టౌతాను. అప్పుడు నేను నా స్వార్థపు యిష్టము, నా గర్వము, నా అల్పత్వం నేను చూచాను. ఒకవేళ – క్రీస్తు పాపులను – "అవివేకులని" పిలిచింది ఇందుకేనేమో పాపము యొక్క నేరము అది దేవునికి వ్యతిరేకమయ్యింది. మనం మనస్సాక్షిచేత బాధింపబడతాం. దాన్ని గాయపడిన అతిశయంచేత తబ్బిబ్బు కాకూడదు! గర్వాన్ని మింగడం కష్టం. "పాపులు" అని పిలువబడినప్పుడు జనులు పట్టించుకోలేదు; "నశించినవారని" వారు ముద్రింప బడినప్పుడు, వారు పాడుచేయబడ్డారు. మనస్సాక్షినుండి బాధింపబడుతున్నామా లేక గర్వంనుండి బాధింపబడుతున్నామా?

విషయాలు యింకా క్షీణ దశకు నడిపించడానికి, "నకిలీ అణకువ" అనేది మన మహా గొప్ప వేషధారణయైయుంటుంది. గర్వం అణకువలా వేషం వేసికొంది. నరుడు అతిశయించవలసిన అవసరమేముంది? తన రికార్డు విషయమై అతడు గర్వించగలడా? నరుని రికార్డయిన – యుద్ధం, జాతి భేదం, ద్వేషం, సంకుచిత దురాభిమానం, అబద్ధం, మోసగించడం, లైంగిక అవినీతి, తిరుగుబాటుతనం, నేరం, నీచత్వం! పాపమంతటికి నేల గర్వమే. మానవుని పాపము గర్వం. గర్వమనేది వింతైన రోగం; అది కలిగియున్న వానిని కాకుండ మిగిలినవారినందరిని బాధిస్తుంది … అయితే అది కడకు అతనిని చంపుతుంది.

## క్రీస్తు అణకువను నిర్వచించాడు

గొప్పవారు మనలను ప్రేరేపిస్తారు. గొప్ప సద్గుణాలకు వారు మాదిరిగాయుంటారు,

కాని ఏ వ్యక్తి నిజంగా అణకువను ప్రదర్శించగలడు? యేసు మాత్రమే! "అణకువలో నేను మొనగాడిని" అని కేవలం బుద్ధిహీనుడు మాత్రమే చెప్పుకుంటాడు! అణకువగలవాడు తాను అణకువగలవాడైయున్నట్టు చెప్పుకోడు! మనకు ఏది కలిగియున్నా, కేవలం దేవుని కృపవలననే కలిగియుంటాం! యేసు క్రీస్తునందు దేవుడు తన్ను తాను తగ్గించుకున్నాడు. ఆయన మానవ జాతిలో చేరినవాడై సిలువపై మరణించినప్పుడు ఆయన దానిని మహా ఘనంగా ప్రదర్శించాడు (ఫిలిప్పీ. 2:1–11). కృపచేతనే రక్షణ అనేది అణకువను నిర్వచిస్తుంది. ప్రభువైన యేసు కేవలం అణకువను ఉపదేశించినవాడు కాడు ఆయనే అణకువయైయున్నాడు. మత్తయి 5:3–11లోని ధన్యతలకు – "ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు" అనేది పునాదిగా ఉంది. అయితే "గొప్పవాడెవడు?" అని శిష్యులు అడిగారు (మత్తయి 18:1). ప్రభువైన యేసు చిన్న బిడ్డను ఉదాహరణగా ఉంచి, "కాగా ఈ బిడ్డవలె తన్ను తాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోకరాజ్యములో గొప్పవాడు" అని వివరించాడు (మత్తయి 18:4). భోజన విందుకు ఆహ్వానింపబడిన అతిథులకు ప్రభువు యిలా తెలియజేశాడు: "తన్ను తాను హెచ్చించుకొను ప్రతివాడును తగ్గింపబడును; తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును" (లూకా 14:11). ప్రభువుకే నిజంగా సహాయం కావలసి వచ్చినప్పుడు, ఆయన పరిచర్య చేశాడు!

గర్వమంటే నిన్ను గూర్చి నీవు చాలా గొప్పగా తలచుట. అణకువ అంటే "నిన్ను గూర్చి నీవు ఆలోచించు కొనకపోవుట." నీనుండి నీ మనస్సును తీసివేసికో, నీ మనస్సునుండి నిన్ను నీవు తీసివేసికో. మనోతత్వశాస్త్రం – నిన్ను నీవు వెదకుకొనడం, ఆత్మ గౌరవం, ఆత్మ విశ్వాసం అనేవాటిని వృద్ధి చేస్తుంది. ప్రభువైన యేసైతే, నిన్ను నీవు ఉపేక్షించుకోమని బోధించాడు (మత్తయి 16:24–27). నిన్ను నీవు ఉపేక్షించుకో, నీ సిలువనెత్తికోమంటూ, ప్రభువు ఒకే ఒక ఆజ్ఞను జారీ చేశాడు – "నన్ను వెంబడించు." ఒకడు అణకువగలవాడై యుండనట్టయితే, ఆయనను వెంబడించుతూ, ఆయనవలె ఉండలేడు.

అణకువకు నా నిర్వచనమేమి? "ఒకడు సంపూర్ణంగా మంచితనానికి, కనికరానికి దేవుని కృపకు అపాత్రుడైయున్నట్టు ఒప్పింపబడడం (తలంచుకొనడం కాదు) మరియు దేవునికి వేరుగా ఏ మంచి చేయ సంపూర్ణంగా చేతగాని వాడని ఒప్పింపబడడం." మొదటి ప్రతిపాదనలో మనం కృపను అర్థం చేసికొనవచ్చు. మనం రెండవ భాగాన్ని గూర్చి ఆలోచింపలేకపోవచ్చు. మనం కృపవలననే రక్షింపబడ్డాం; కృపవలననే మనం పరిచర్య చేస్తాం (ఎఫెసీ. 2:8–10).

"దేవునికి మహిమ కలుగును గాక!" అని అణకువ కేకవేస్తుంది! (ఫిలిప్పీ. 4:20 చూడు). సిలువచెంత ఎవడు గర్వంగా నిలువగలడు? సత్యం వినయాన్నిస్తుంది. ప్రేమ తగ్గించుతుంది, పాపం తగ్గించుతుంది. యోహాను 13:3–9లో, ప్రభువుచే తన పాదాలు కడిగించుకొనడానికి నిరాకరించిన పేతురు అబద్ధపు అణకువకు ఉదాహరణయై ఉన్నాడు. ప్రభువు పేతురును తీక్షణంగా గద్దించాడు. తన్ను సంపూర్ణంగా ప్రభువునకు సమర్పించు కొనేలా నిజమైన అణకువ పేతురును ప్రేరేపించింది.

యేసు ఈ లోకానికి అవతరించినప్పుడు, బూడిదె కుప్పకంటె ఎక్కువగా అణకువ కోరబడలేదు. రోమీయులకు అది బలహీనత; గ్రీసు దేశస్థులకు అది తృణీకరింపబడిందిగా ఉండేది. అణకువగా ఉండడం అంటే, చేతగానివానితో, పిరికివానితో సమానం. యేసు

సిలువలో శాపగ్రాహి స్థానాన్ని తీసికున్నాడు. అలాగే సిలువను ఆయన కిరీటంగా మార్చివేశాడు. తృణీకరింపబడిన పదాన్ని ప్రభువు తీసికొని దాన్ని మహిమ కిరీటంలో ఆభరణంగా ఆయన మార్చాడు! ఆహా ఎలాటి రక్షకుడో గదా!

అణకువ అనేది ఉండడంలోను, చేయడంలోను ఉంది. అది హృదయపు శీలమై యుంది. మనం అలాటివారమైయుంటాం. ఏదియెలాగున్నా, అది ఒక తీర్మానం, ఒక కార్యం, ఒక సమర్పణయైయుంది. మనం దేవునియెదుట మనలను మనం తగ్గించు కుంటాం; నరులయెదుట కూడా మనం తగ్గించుకుంటాం (రోమా 12:3; ఫిలిప్పీ. 2:3). దేవునికి నరుడు కనుపరచే విధేయత లేక ప్రత్యుత్తరం తన్ను తాను తగ్గించుకొనడమే. అణకువ రెండు విధానాల్లో తన్ను తాను కనుపరచుకొంటుంది: (1) న్యాయ బుద్ధి. ఇది ఆత్మ విమర్శనకైన సామర్థ్యం. తీర్పు తీర్చడంలో మనలను మనమే కఠినంగా తీర్పు తీర్చుకొనడాన్ని ప్రభువు ఆజ్ఞాపించాడు (మత్తయి 7:1–5). అణకువగల జనులు తమ విషయమై తామే నవ్వుకోగలరు. (2) యథార్థత. సత్యాన్ని మనం యితరులకు ప్రేమతోను యథార్థతతోను ప్రకటిస్తాం. ఇతరులు విజయం సాధించినప్పుడు, మనం ఆనందించ వలసిందిగా అణకువ కోరుతుంది. ఇతరుల విజయంనకు అపజయం కానవసరం లేదు! ఒకని ఖ్యాతి నాకు అడ్డం రాదు. “సంతోషించువారితో సంతోషించండి” అని పౌలు అన్నాడు (రోమా 12:15ఎ). క్రైస్తవ మతం యొక్క సూత్రాలను గూర్చిన ఈ ముగింపుకు ఆగస్టీన్ జ్ఞానంగా చేరుకున్నాడు:

> మొదటి సూత్రం … అణకువ.
> రెండవ సూత్రం … అణకువ.
> మూడవ సూత్రం … అణకువ.[3]

ప్రజలు నన్ను బహుగా మెచ్చుకొంటారు, కాని వారి కామెంట్స్ నేను ఏమి చేశానో అనేవాటిమీదనే గాని, నేను ఏమైయున్నాను అనేవాటి మీదకాదు. నా యాభై సంవత్సరాల పరిచర్యలో, నేను ఎక్కువగా ప్రభువైన యేసులా ఉన్నానని ఎవడును నన్ను అనలేదు.

## వారు పరిశుద్ధులని పరిశుద్ధులకు తెలియదు

ప్రధానమైన సద్గుణాలు పైకి విరోధ భావం కలిగినవైయున్నట్టు కన్పిస్తాయి. నీవు వాటిని కలిగియుండాలి, అయినా వాటిని నేరుగా వెంటాడలేం. నీవు సంతోషాన్ని నేరుగా వెంటాడలేవు. కాని మార్గంలో దాన్ని కనుగొంటాం. దీనికి ఆంగ్ల పదం “Serendipity” పైగా, ప్రధానమైన సద్గుణాలు కలవాడు వాటిని అంతగా పట్టించుకున్నట్టు కన్పించదు. ప్రధానమైన సద్గుణాలు నీకు ఉన్నాయని నీవు తలంచినప్పుడు, నీవు వాటిని పోగొట్టుకున్నావు. అణకువగల వ్యక్తి అణకువగలవాడైయున్నట్టు ఎరుగడు! అతి నీచమైన సంగతి ఏమంటే – ఒకడు తన అణకువయందు అతిశయించడం. బహుగా అణకువ గలవాడన్న బాడ్జి (badge) యివ్వబడినవాడు, దాన్ని ధరించుకొని తిరిగాడంటే, అణకువ యొక్క గౌరవాన్ని అతడు నాశనం చేశాడు. “వారికి ఏమీ బుద్ధిలేదని మాత్రమే” జ్ఞానులు ఎరుగుతారు. దయాళులు

తాము ఎంత తక్కువ యిస్తారో అన్న సంగతిని మాత్రమే తెలిసికొంటారు. నీకు ఏ విధమైన తెలివి లేదని గుర్తించడానికి చాలా గొప్ప జ్ఞానం కావాలి!

మహా ఘనమైన ఉదాహరణ తిరిగి ప్రభువైన యేసే. ఒక చక్కని యువకుడు ప్రభువైన యేసు వద్దకు పరుగెత్తి వచ్చి, ఆయన ఎదుట మోకరించి, సత్ పురుషుడా అని సంబోధించి తన లోపాలను గూర్చి తెలిసికోగోరాడు (మత్తయి 19:16–22; మార్కు 10:17–22ను కూడా చూడు). ఎంత ఉత్సాహకరమైనదో! అప్పుడు యేసు అతనిని మనలను దిగ్భ్రమ కలిగించేలా అడిగాడు: "– మంచి కార్యమును గూర్చి నన్నెందుకు అడుగుచున్నావు? మంచివాడొక్కడే ..." (మత్తయి 19:17). పరిపూర్ణుడైన యేసు "మంచివాడని" పిలిపించుకొనడానికి నిరాకరించాడు! మనం ఎలా పిలిపించుకొంటాం?

మనం అణకువగాను, మంచిగాను ఉండవలసిందే. అయితే అవి ఉన్నట్టు మనం ఎరుగం. "నెమ్మదిగా ఉన్న కాలంలో" శోధన, అపాయం దాగియుంది. విషాదకరంగా, మన "నెమ్మదియైన కాలాన్ని" బట్టి మనం అతిశయించవచ్చు! "మనం యితరులకంటె ఉత్తములం, ఎందుకంటే ఈ విషయంలో మనం మంచిగా ఉన్నామని" మనం తీర్మానానికి రావచ్చు! "నీవు నాయంత గొప్పవాడవైనప్పుడు, అణకువ కలిగి యుండడం కష్టం" అని ఒక మనిషి కామెంట్ చేశాడు. అపొస్తలులు గొప్పతనాన్ని వెదకారు; అయితే అది "స్వంత గొప్పతనం." ప్రభువు దాన్ని ఖండించాడు. అయితే ఆయన వారికి నిజమైన గొప్పతనాన్ని సూచించాడు – అణకువ.

## మారుమనస్సు అణకువను కలిగిస్తుంది

పశ్చాత్తాపపడు మనుష్యులు అణకువగలవారైయుంటారు. లేకుంటే వారు ఎలా ఉంటారు? వారు లెక్క చెప్పవలసినవారై, దోషులై, నశించినవారై, నిస్సహాయులైయుంటారు. అణకువ మారుమనస్సును కలిగిస్తుంది. నీవు మారుమనస్సును స్వాధీనపరచుకోలేవు; మారుమనస్సు నిన్ను స్వాధీనపరచుకొంటుంది. బాప్తిస్మం పొందే సమయాన్ని ఏర్పాటు చేసికోవచ్చు. అయితే మారుమనస్సుకు మాత్రం ఒక భవిష్యత్తు కాలాన్ని ఏర్పాటు చేసికొనడానికి వీలుపడదు. నాతాను దావీదును దర్శించినప్పుడు మారుమనస్సు పొందడానికి దావీదు ప్లాను చేసికోలేదు. అపొ. 2లో (పెంతెకొస్తు దినాన) కూడిన మూడువేల మంది మారుమనస్సు పొందడానికి కూడలేదు. మన చిత్తాలను దేవుడును ఆయన సత్యముచేత జయించినప్పుడు, మారుమనస్సు కలుగుతుంది. దైనిక మారుమనస్సు మన దైనిక నడక యొక్క విషయ సూచికయై ఉంటుంది.

బైబిలు అంతటిలో బహు అణకువగల నరుడు ఎవడైయుండాలి? నా జవాబు – "ఫరో." దేవుడు ఫరోయొద్దకు ఒక వర్తమానికుని (మోషేను), పది తెగుళ్లను, మరియు ఎర్ర సముద్రపు వినాశనం అనేవాటిని పంపించాడు, అయినా అతడు తన్ను తాను అణచుకోలేదు. పేతురు యూదా అనేవారికి మధ్యగల వ్యత్యాసమేమి? ఇద్దరును క్రీస్తునకు విరోధంగా పాపం చేశారు! వ్యత్యాసమేమంటే – పేతురు తన్ను తాను తగ్గించుకోగలిగాడు, యూదా అలా చేయలేకపోయాడు. మనం ఒక లేఖన విరుద్ధమైన ప్రార్థన చేస్తాం: "దేవా నన్ను అణచు." అయినా ప్రార్థిస్తునే ఉందు! నీ భావమేమో నాకు తెలుసు. పౌలు దీన్ని 2 కొరింథీ.

12:21లో చెప్పాడు. ఏదియెలాగున్నా, హెడ్గే మాత్రమే హెడ్గేను అణచుకోగలడు లేక తగ్గించుకోగలడు. ఇది మన యిష్టం. దేవుడు మనలను శిక్షింపవచ్చు, ఆయా పరిస్థితుల ద్వారా ఆయన పని చేయవచ్చు. హెడ్గే మారుమనస్సు పొంది తన్ను తాను అణచుకోవాలి. చార్లెస్ స్పర్జన్ యిలా అన్నాడు: "ప్రతి క్రైస్తవుడు అణకువగా ఉండడం లేక అణచబడడం అనే రెండింటిలో తాను ఏదో ఒకటి కోరుకోవలసియుంది."[4] "నా దేవా, నరులు నిన్ను నిజంగా ఎరిగియుంటే, వారు ఎన్నడు పాపము చేయరు" అని ఇగ్నేషియస్ అన్నాడు. వింత ఏమంటే, బలవంతులు మాత్రమే అణకువగా ఉండగలరు.

## కృతజ్ఞత అణకువకు తల్లివంటిది

గర్వానికి వ్యతిరేక పదం అణకువ కాదు; అది కృతజ్ఞత. "సహో. హెడ్గే, నేను ధర్మం మీద ఆధారపడలేదు" అని నీవు చెప్పవచ్చు. అవును, నీవు ఉన్నావు... మనమందరం ఉన్నాం. నీవు నీ కుటుంబాన్ని స్నేహితులను అడుగు! ఆత్మీయ భక్తి యొక్క రహస్యం ఆధారపడడమే. మనమందరం నిస్సహాయులమే. "చెప్ప శక్యము కాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము" అని పౌలు పలికాడు (2 కొరింథీ. 9:15). కృప, సిలువ, సువార్త ... కృతజ్ఞత! మనం మన తల్లుల ముందు ఎల్లప్పుడు అణకువగా ఉంటాం – వారికి మనం ఎంతో రుణపడియున్నాం. కృతజ్ఞతగల జనులు అణకువగలవారై యుంటారు.

ఇక్కడ వైరుధ్యంగా కన్పించే మరొకటుంది. అణకువ అనేది మన హృదయాల్లో శ్రద్ధగల మాటైయుంది. మనం దాన్ని గూర్చి మాట్లాడుకుంటాం, కోరుకుంటాం, అభినందిస్తాం, దాన్ని పొగడుతాం; అయినా అణకువ మీద బహుగా అమ్ముడుపోయేది యింకా రాలేదు. కొన్ని ప్రసంగాలు, టేపులు, లేక ఆ అంశంమీద రిట్రీట్లు జరిగాయి. ఇది మార్పు చేయబడుతుందని నేను నిరీక్షిస్తాను.

## వచ్చి, నాతో నడువుము.

> "నా పేరు పెట్టబడిన నా జనులు తమ్మునుతాము తగ్గించుకొని ప్రార్థనచేసి, నన్ను వెదకి తమ చెడుమార్గములను విడిచినయెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును" (2 దినవృ. 7:14).

---

సూచనలు

[1]H+S=OS= Humble Servant= Obedient Servant; వినయంగల సేవకులు = విధేయులైన సేవకులు. [2]Quoted in Michael P. Green, ed., *Illustrations for Biblical Preaching* (Grand Rapids, Mich.: Baker Book House, 1989), 35. [3]Adapted from a quotation in John Calvin Institutes 2.2.11. [4]Quoted in Tom Carter, comp., *2200 Quotations from the Writings of Charles H. Spurgeon,* (Grand Rapids, Mich.: Baker Books, 1988), 104.